

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 21 ఆగస్టు 2023 పేజీలు : 04


# సిడబ్ల్యూసి మెంబర్‌గా ఎన్.రఘువీరారెడ్డి

## - పెద్దగుర్తింపును ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టాన వర్గం
## - ఇక క్రియాశీలక రాజకీయాల్లోకి



**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో**

మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని సిడబ్ల్యూసి మెంబర్‌గా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నియమించింది. కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రఘువీరారెడ్డికి పెద్ద బాధ్యతలు అప్పగించింది. సిడబ్ల్యూసి మెంబర్‌గా నియమించి మంచి గుర్తింపు ఇచ్చిందని చెప్పవచ్చు. రఘువీరారెడ్డి ఇక కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ రాజకీయాల్లోనే కాక ఏపి రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున రాబోయే రోజుల్లో క్రియాశీలకం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గత ఎన్నికల సమయంలో పని చేశారు. గత శాసనసభ, ఎంపి ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ స్థానంకానీ, లోక్ సభ స్థానం కానీ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేక పోయింది. ఆ ఎన్నికల్లో వైసీపీ హవాతో, ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ కూడా కోలుకోలేని స్థితిలో దెబ్బతినింది. ఈ నేపథ్యంలో ఏడాదిపాటు పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. ఆ తర్వాత డాక్టర్ శైలజానాథ్‌కు పిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ స్వగ్రామమైన నీలకంఠాపురంలోనే వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతూ, మరోవైపు నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను అద్భుతంగా నిర్మించారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను నిర్మించి రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చే విధంగా చేశారు. పూర్తి ఆధ్యాత్మిక భావాలతో నీలకంఠాపురంలో సామాన్య జీవితాన్ని గడుపుతూ వచ్చారు. ఇటీవల జరిగిన జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరిశీలకునిగా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రఘువీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కొంత రఘువీరారెడ్డి కృషి కూడా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యునిగా రఘువీరారెడ్డిని నియమిస్తుందని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తు వచ్చారు. ఈ పరిస్థితుల్లో సీడబ్ల్యూసీ మెంబర్‌గా రఘువీరారెడ్డిని కాం గ్రెస్ అధి ష్టాన వర్గం నియమించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. నీలకంఠాపురం రఘువీరారెడ్డి అనంతపురం జిల్లాలోని మడకశిర, పెనుకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానాల్లో వివిధ సందర్భాల్లో గతంలో పోటీ చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత ఆప్తులైన వారిలో రఘువీరారెడ్డి ఒకరు.

1989 ఎన్నికల్లో మడకశిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నరయ్యగౌడ్‌ను ఓడించారు. 1994 ఎన్నికల్లో అదే మడకశిర స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగాపోటీ చేసి టీడీపీ అభ్యర్థి వైటి ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.రఘువీరారెడ్డి మడకశిర నుంచి టీడీపీ వీరే గౌడ్‌ను ఓడించి గెలుపొందారు. 2004లో కూడా రఘువీరారెడ్డి ఎమ్మెల్యేగా మడకశిర నుంచి గెలుపొందారు. 2009 ఎన్నికల నాటికి మడకశిర ఎస్సీ నియోజకవర్గం రావడంతో కళ్యాణదుర్గం శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.రఘువీరారెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. 2004, 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో క్రియాశీలకంగా పని చేశారు. 2014లో పెనుకొండ నుంచి, 2019లో కళ్యాణదుర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్.రఘువీరారెడ్డి పోట చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం సిడబ్ల్యూసీ మెంబర్‌గా ఎన్.రఘువీరారెడ్డిని నియమించడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మళ్లీ చర్యలు తీసుకుంటారని ఆశీస్తున్నారు.

# జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి సస్పెన్షన్

**అనంతపురం సిటీ, ఆగస్టు 20 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గానికి గతంలో ఎన్నికల ఈఆర్ఓగా వ్యవహరించిన జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డిని సస్పెన్షన్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎన్నికల అధికారిగా పని చేసిన సమయంలో ఉరవకొండ నియోజకవర్గంలో 1116 ఓట్ల తొలగింపు అంశానికి సంబంధించి ఎమ్మెల్యేపయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. విచారించిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు నియోజకవర్గ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీఈఓ భాస్కర్‌రెడ్డిని బాధ్యున్ని చేస్తూ సస్పెన్స్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# తాడిపత్రి టికెట్ కోసం జేసి ప్రభాకర్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు

## - ఎవరి హయాంలో తాడిపత్రి అభివృద్ధి చెందిందో చర్చకు సిద్ధమా..
## - అధికారులపై బెదిరింపు ధోరణి సరికాదు - తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం సిటీ, ఆగస్టు 20 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో తాడిపత్రి టికెట్ రాదన్న భావనతోనే చంద్రబాబు మెప్పు పొందేందుకు రోజుకొక సెన్సేషన్ క్రియేట్ చేస్తూ దిగజారుడు రాజకీయాలకు జెసి ప్రభాకర్‌రెడ్డి పాల్పడుతున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఘాటుగా విమర్శించారు. నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిపత్రి టికెట్ జెసి కుటుంబీకులకు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకోసమే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, గతంలో కూడా కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఇదే విధంగా వ్యవహరించి మంత్రి పదవిని కూడా కోల్పోయి నేడు వాళ్ల అన్న మతి కూడా కోల్పోయే పరిస్థితికి చేరుకున్నారన్నారు. తాడిపత్రి జూనియర్ కళాశాలలో నాడు-నేడు కార్యక్రమం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తుంటే పనులు చేస్తున్న కూలీలను, ప్రిన్సిపాల్‌ను జెసి ప్రభాకర్‌రెడ్డి బెదిరిస్తూ పనులు అడ్డుకుంటుండటం నీచమన్నారు. తానేదో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటున్నామని ప్రచారం చేస్తున్నారని, మా నాలుగేళ్ల పాలనలో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఐదేళ్ల నీ పాలనలో తాడిపత్రిలో ఎవరు స్థలాలు ఆక్రమించారో ఎవరు ఆస్తులు కాపాడారో అని చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. 60 అడుగుల రోడ్డు ఉందనిచెబుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి 60 కాకుంటే 120 అడుగులు రోడ్డు వేద్దామని, మీ కాంపౌండ్ పోతే తొలగించేందుకు నీవు సిద్ధమైతే నాకేమీ అభ్యంతరం లేదన్నారు. తాడిపత్రి టీడీపీ నేతలు కూడా తాను ఒక్కటే చెబుతున్నానని, రాజకీయాలు చేసుకోండని జెసి ప్రభాకర్‌రెడ్డి మాట విని కక్షల జోలికి వెళ్ల వద్దని సూచించారు. మరో ఆరు నెలలపాటు జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలో ఉంటారని, ఇప్పటికే మూటా ముళ్లె అన్ని సర్దేశారని, ఎన్నికలు పూర్తి కాగానే హైదరాబాద్ చేరుకుంటారని స్పష్టం చేశారు. తాడిపత్రిలో ఆసుపత్రి, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే ఆయా పనులన్నీ కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని ఆరోపించారు. తాడిపత్రి ప్రజల కోసం తాను ఎంతో చేస్తున్నానని, ప్రాణాలు కూడా ఇస్తానని చెబుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రజల కోసం ఏదీ చేయలేదని, ప్రజలే ఆయన కోసం అంతా చేశారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన కుమారుడిని గెలుపించుకునేందుకు సానుభూతికోసం ప్రయత్నాలు చేస్తున్నారని చివరకు శవరాజకీయం చేసేందుకు కూడా వెనుకాడబోవడం లేదన్నారు. తాడిపత్రిలో అమృత్ స్కీం కింద చేపడుతున్న పనులను అడ్డుకుంటున్నారని జెసి అస్మిత్ వీకెండ్ రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి నాయకులు ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జేసి.ప్రకభాకర్‌రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని సూచించారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మా వంతు కృషి చేస్తాం

## - వాల్మీకులందరూ ఐక్యంగా ఉండి.. హక్కులు సాధించుకోవాలి - మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన



వాల్మీకి విగ్రహాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రాప్తాడు, ఆగస్టు 20 ప్రభాతవార్త**

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చందుకు తమవంతుగా కృషి చేస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా వాల్మీకి సేవా సంఘం వారు, స్థానిక టీడీపీ నేతలు సునీత, శ్రీరామ్‌కు ఘన స్వాగతం పలికారు. భారీ ఊరేగింపుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వద్దకు తీసుకెళ్లారు. వాల్మీకి విగ్రహానికి కుల పెద్దలతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్‌లు మాట్లాడుతూ.. వాల్మీకుల వర్గాలు, పార్టీలకు అతీతంగా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా వారు ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడుకోవాలని సూచించారు. మరోవైపు వాల్మీకి రామాయణాన్ని రాసి, భవిష్యత్ తరాలకు సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేశారన్నారు. ఆయన రామాయణం రాసిన తీరు భూమి ఉన్నంత కాలం ఎవరూ మరచిపోలేరన్నారు. అంత గొప్ప మహానీయుని విగ్రహాన్ని రాప్తాడులో ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నది ఎప్పటి నుంచో ఉందని, అది వారి చిరకాల వాంఛ అని అన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్ ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తాము కూడా కృషి చేస్తామని సునీత, శ్రీరామ్‌లు అన్నారు.

# పంచాయితీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిడిపి

## - టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకి అభినందనలుతెలిపిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్
## - ఆర్భాటం తప్ప అభివృద్ధి లేని వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
## - వచ్చేది గెలిచేది తేదేపానే.. తెదెపా సీనియర్‌నేత పిజెఆర్ - సిబిఎన్‌తో ఒక గంట చర్చించిన పిజెఆర్

**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో**

పంచాయితీ ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధజంచారని తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని ఎవరు ఆపలేరని గుంతకల్ నియోజకవర్గం పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని హైదరాబాద్ వారి స్వగృహంలో ఆదివారం పెరుమాళ్ల జీవానందరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఒక గంటపాటు గుంతకల్ నియోజకవర్గం గురించి బాబుతో చర్చించారు. అనంతరం జీవా మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగిన పంచాయితీ ఉప ఎన్నికలలో టిడిపి ఘన విజయంసాధజంచిందని అభివృద్ధి ప్రదాత తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లలో తెదేపా అభ్యర్థులు విజయం సాధజంచారని ప్రస్తుతం ఉప ఎన్నికల్లో టిడిపి సర్పంచుల అభ్యర్థులు ఘన విజయం సాధించారని 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కూడా టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారన్నారు. నారా చంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రి అయి తీరుతారన్నారు. ఎన్నిక అడ్డంకులు సృష్టించిన విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. తేదేపా ఇస్తున్న హామీ పథకాల ద్వారా ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారెంటీ అన్నారు. వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫీయా బుధందాలు మహిళలపై హత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రైతన్న క్షేమం కోరేది బాబు నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు చేయూత, రాష్ట్ర అభివృద్ధి చేసి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ప్రజలు తెలుసుకున్నారన్నారు. భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజల కష్టాలు విన్నామన్నారు. తేదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



నారా చంద్రబాబునాయుడుతో పిజెఆర్

# కాసులిస్తారా..? కేసు పెట్టాలా..?

## - చేయి తడిపితేనే బండి కదిలేది..!




**మడకశిర టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త**

మడకశిర మండలంలో అక్రమ రవాణా వాహనాలను అడ్డుకోవాల్సిన పోలీసులే దారి తప్పుతున్నారు. అలాంటి వాహనాలపై దృష్టి సారించి వసూళ్లకు పాల్పడడం అలవాటుగా చేసుకున్నారు. కొంత మంది హోంగార్డులు, పట్టణంలో వారం రోజుల క్రితం కొన్ని లారీలను పట్టుకున్నారు. ఇద్దరు హోంగార్డులు భారీ ఓనర్ నుంచి 6వేల రూపాయలు దండుకొని స్టేషన్‌కు కూడా లారీని తరలించకుండా మార్గం మధ్యలోనే డబ్బులు వసూళ్ల చేసుకుని ఆ ఇద్దరు హోంగార్డులు బస్టాండ్ నుంచి ఆ లారీని పంపించేశారు. ఏదైనా జరిగితే పోలీసులు తమను కాపాడతారని సహజంగా అందరూ అనుకుంటారు. కానీ కొంత మంది హోంగార్డులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. రాత్రిపూట గస్తీ తిరిగేటప్పుడు పశువులు లారీలు, ఎరువులు లారీలు, ఇసుక, కంకర తదితర లారీలను మొదలుకుని ఏ వాహనాలు దొరికినా డ్రైవర్లను కాసులిస్తారా..? కేసు పెట్టాలా..? అంటూ వారిని ప్రలోభాలకు గురి చేసి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. మేము చెప్పిందే వేదం, మేము రాసిందే చట్టం అంటూ కొంత మంది హోంగార్డులు అక్రమ వసూళ్లకు పేట్రేగిపోతున్నారు. చిరు వ్యాపారులకు కూడా వదలలేని ఈ కొంత మంది హోంగార్డులను పట్టించుకునే అధికారులే కరువయ్యారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కొందరు హోంగార్డులు ఈ మండలంలో మాకు అన్ని దారులు తెలుసు ఇక్కడ మేమే దాన్లు.. పై అధికారులు ఏమైనా వీరిని ప్రశ్నిస్తే వారికి ఏ ఒక్క ఇన్ఫర్మేషన్ కూడా ఇవ్వకుండా చేసేస్తాడు. మట్కా, పేకాట ఆడే వారిని అప్రమత్తం చేస్తూ వారిపైన రైడ్‌జరగకుండా ముందగానే కొంత మంది హోంగార్డులు చరవాణీ ద్వారా మెసేజ్‌లు పాస్ చేస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఏదైనా జరిగితే పోలీసులు తమను కాపాడుతారని సహజంగా అందరూ అనుకుంటారు. కానీ పోలీసులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. కొంత మంది హోంగార్డులు ప్రాంతాల్లో చిరు వ్యాపారులను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో మొత్తం పోలీసు శాఖకు చెడ్డపేరు వచ్చేలా ఉంది. రాత్రి పూటపుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే వారు, ఫుడ్ అండ్ టీ స్టాల్స్ నిర్వహించే వారు, భవననిర్మాణం చేసే వారు ఇలా అనేక రకాల వ్యక్తుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపార స్థాయి, కలెక్షన్ బట్టి ఒక్కొక్కరి వద్ద రూ.200 నుంచి 500 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఎవరైనా ఇవ్వకున్నా, ఇదేంటని ప్రశ్నించినా వారిపై కేసులు పెట్టి కోర్టుకు లాగుతామంటూ బెదరిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులతో తమకెందుకు అని భయపడుతున్న చిరు వ్యాపారులు ఎంతో కొంత ముట్టచెబుతున్నారు. రాత్రి పూట గస్తీకి వేసిన కొంత మ ంది హోంగార్డులకు రోజుకు తక్కువలో తక్కువ రూ.5వేల నుంచి 10వేల వరకు వసూలు చేసుకుని వెళ్తున్నట్లు తెలుస్తోంది. రాత్రిపూట గస్తీ నిర్వహణలో భాగంగా జనసమ్మర్థం ఉండే కాలనీల్లో తిరుగుతూ చిరు, మధ్య తరగతి వ్యాపారుల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మడకశిర స్థానికి పోలీస్‌స్టేషన్‌లో కొంత మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్న కొంత మంది సిబ్బంది ఏళ్ల తరబడి పాతుకుపోయారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలపై పూర్తిపట్టు ఉండటం, ఎక్కడెక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఎక్కడ నిర్మాణాలు, వ్యాపార సముదాయాలు ఉన్నాయి. ఆదాయ మార్గాలు ఎక్కడ ఎక్కువ, గొడవలు, కొట్లాటలు ఏ ప్రాంతాల్లో ఎక్కువ జరుగుతాయి. చోటామోటా నాయకులు, పోలీసులు, ఆకతాయిలు, రౌడీషీటర్స్, వారి ఇల్లీగల్ దందాలు తదితర వాటిపై అవగాహన ఉండటంతో స్టేషన్ ఉన్నతాధికారులు సైతం వారికే రాత్రిపూట గస్తీ బాధ్యతలు అప్పగిస్తున్నారు. నేరం జరిగినా, మరేదైనా ఘటన చోటు చేసుకున్నా వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లగలరనేది ఉన్నతాధికారులు ఉద్దేశ్యం. దాన్ని అవకాశంగా తీసుకుంటున్న కొంత మంది సిబ్బంది వసూళ్ల దందాకు తెరతీస్తున్నారు. ఇటువంటి వారి నిర్వాకంతో స్టేషన్ మొత్తానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంది. ఉన్నత అధికారులు రాత్రిపూట గస్తీ తిరిగే సిబ్బంది పనితీరుపై దృష్టి పెట్టాలి. అందులో భాగంగానే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నాలుగు నెలల క్రితం ఇద్దరు కానిస్టేబుళ్లు బదిలీ అయి వెళ్లారు. అయితే పోలీస్ క్వార్టర్స్ మాత్రం ఖాళీ చేయలేదు. పోలీస్ క్వార్టర్స్ లోనే ఉంటూ పట్టణంలో పాత పరిచయస్తులతో డబ్బులు కూడా వసూళ్ల చేస్తున్నట్లు సమాచారం. పోలీస్ క్వార్టర్స్ అందువల్లనే వాళ్లు ఖాళీ చేయకుండా క్వార్టర్స్‌లో భీష్మించి కూర్చున్నారంటూ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి డిఐజి, అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, మడకశిర మండలం స్థానిక పోలీస్‌స్టేషన్లఓ జరుగుతున్న అక్రమ వసూళ్లపై దృష్టి సారించి పోలీసుశాఖపై ప్రజలు నమ్మకం కలిగేలా చూడాలని కోరుతూ, కొంత మంది హోంగార్డులపై చర్యలు తీసుకోవాలని మడకశిర మండల ప్రజలు చేతులు జోడించి ముక్తకంటంతో కోరుతున్నారు.

# నత్తనడకన నాడు-నేడు ఆధునికీకరణ పనులు..!

## -రూ.69 మంజూరైతే జరిగింది కేవలం రూ.14 లక్షలు విలువైన పనులే -చాబాల జెడ్పీ ఉన్నత పాఠశాల పనుల్లో నిబంధనలకు తిలోదకాలు
## -ఖర్చు తగ్గించుకోవడం పేరుతో కడప స్లాబ్ బండ్లను పరిచిన వైనం -అదనపు తరగతి గదుల అవసరమున్నా మంజూరుకాని దైన్యం



నిర్మాణంలోవున్న టాయిలెట్లు



నిర్మాణం పూర్తికావచ్చిన వంటగది

**ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2వ దశ నాడు-నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయి. పాఠశాలలో 10 రకాల ఆధునికీకరణ పనులు చేయడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం 69 లక్షల రూపాయలు మంజూరు చేయగా ఇప్పటివరకు కేవలం 14 లక్షల రూపాయలు విలువైన పనులు మాత్రమే జరిగి ఉండటం విశేషం. కొన్ని పనులు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నా పట్టించకునేవారే కరువయ్యారు.

### వివరాల్లోకి వెళితే...

ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలలో తాగునీటి సదుపాయం, టాయిలెట్ల రన్నింగ్ వాటర్, మైనర్ అండ్ మేజర్ రిపేర్లు, ఫర్నిచర్స్, గ్రీన్‌చాక్ బోర్డులు, ఎలక్ట్రిఫికేషన్, పేయింటింగ్, కాంపౌండ్‌వాల్, ఇంగ్లీష్ ల్యాబ్ పనులు జరుగాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఈ పాఠశాలలో వంటగది నిర్మాణం దాదాపు పూర్తికాగా, టాయిలెట్ల నిర్మాణం లింటల్ స్థాయిలో ఉంది. తరగతి గదులు, వరండాల్లో బండ్ల పరుపు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగడంలేదని తెలుస్తోంది. గ్రానేట్, టైల్స్‌కు బదులు తరగతి గదుల్లో పగిలిపోయిన కడప స్లాబ్ బండల స్థానంలో అక్కడక్కడ మాత్రమే కొత్త బండలువేసి సిమెంటు పూత పూసి ఉండటం కనిపిస్తోంది. పైకప్పుల మరమ్మతులు సైత ం తూతూమంత్రంగానే జరిగినట్లు తెలుస్తుండగా స్లాబ్‌పై సిమెంటు ప్లాస్టరింగ్ చేసి వదిలేసినట్లు తెలుస్తోంది. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే పనులు పూర్తి కావాల్సి ఉండగా పాఠశాలలు తెరిచి దాదాపు నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటీ పనులు నత్తనడకనే సాగుతుండటం ఇక్కడ విశేషంగా చెప్పాలి. పనుల పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగానే ఉండటంతో నాణ్యతపై కూడా పలువురు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో ప్రస్తుతం 340 మంది విద్యార్థులుండగా వారి సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోగా నాడు-నేడు అదనపు తరగతి గదులు మంజూరు చేయకపోవడంపై విమర్శలున్నాయి. జిల్లా అధికారులు పాఠశాలలో నాడు-నేడు పనులపై దృష్టి కేంద్రీకరించకపోతే ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని స్పష్టమౌతోంది.



ప్రభాతవార్తతో మాట్లాడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు

### ప్రధానోపాధ్యాయులు ఏమన్నారంటే..

ఈ పనులు నత్తనడకన, కొన్ని పనులు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుండటంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజును 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆయన స్పందించారు. తనకు పూర్తీ వివరాలు తెలియవని ఇంజనీర్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లే అన్ని చూసుకొంటున్నారన్నారు. కొన్ని గదుల్లో గ్రానేట్, టైల్స్ స్థానంలో కడప స్లాబ్ బండలు ఎందుకు వేశారని ప్రశ్నించగా డబ్బు మిగిల్చి ఇతర పనులకు వినియోగించడం కోసం అలా చేశామని చెప్పుకొచ్చారు.



పైకప్పు కారకుండా సిమెంటు పూత వేసిన దృశ్యం

## సిడబ్ల్యుసి మెంబర్‌గా రఘువీరారెడ్డి ఎంపికపై కాంగ్రెస్ నాయకులు హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హిందూపురం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సిడబ్ల్యుసి మెంబర్‌గా మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి ఎంపికపై ఆదివారం ఆ పార్టీ నాయకులు బాలాజీ మనోహర్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ మనోహర్ మాట్లాడుతూ రఘువీరారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏపిలో బలపడుతుందని సిడబ్ల్యుసి మెంబర్‌గా రఘువీరారెడ్డిని ఎంపిక చేసినందుకు ఆ పార్టీ అధినాయకులు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి :** మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూడలి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాజీ మనోహర్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ అతి చిన్నవయసులోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సాంకేతికంగా విజ్ఞానపరంగా టెలికాం రక్షణ రంగంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శివాలయం వార్షికోత్సవం



హిందూపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెసిన శ్రీబసవేశ్వర దేవాలయంలో ఆదివారం శివాలయం ద్వితీయ వార్షికోత్స వ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా నాగుల చవితి

-నాగుల పుట్టలు, విగ్రహాలకు పాలు పోసిన భక్తులు



గవిమఠం ఆవరణంలో నాగుల విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా శ్రీ శోభకృత్ నామ సంవత్సరం శ్రావణ మాసం నాగుల చవితి పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిద ఆలయాల్లోని నాగుల పుట్టలు, విగ్రహాలకు పాలుపోసి ప్రజలు భక్తిప్రవర్తులను చాటుకున్నారు. నాగేంద్రుడు శివుడికి హారమై, కేశవుడికి తల్పమై పురాణాల్లో విశిష్టమైన స్థానం పొంది భక్తుల పూజలందుకొంటున్న విషయం తెలిసిందే. ఏడాదికి ఒకసారి నాగపూజచేసి పుట్టల్లో పాలుపోయడం కంకణాలు కట్టుకోవడం సాంప్రదాయంగా కొనసాగుతోంది. చవితి మొదలు నెలరోజులపాటు మంచి రోజుల్లో నాగపూజలు కొనసాగడం పరిపాటి. స్థానిక మండల పరిషత్ కార్యాయంవద్దగల నాగుల కట్టతోపాటు, గవిమఠం ఆవరణం, భక్త మార్కేండేయస్వామి ఆలయం, పార్కు ఆంజినేయస్వామి ఆలయం, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణం తదితర ప్రాంతాలు నాగులకు పాలు పోయడానికి వచ్చే భక్తులతో కిటకిటలాడింది.

## బార్ అండ్ రెస్టారెంట్ గూర్చి పిర్యాదుపై తూతూమంత్రంగా విచారణ

- ఎక్సైజ్ సీఐ జగదీశ్వర్‌రెడ్డి ముందు పిర్యాదుదారుల నిరసన
- క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల అభిప్రాయం సేకరించడం లేదని ఆవేదన



ఉరవకొండ సెబ్ స్టేషన్‌లో పిర్యాదుదారులతో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అనంతపురం సీఐ జగదీశ్వర్‌రెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల బార్ అండ్ రెస్టారెంటు నిర్వహణపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తూతూమంత్రంగా విచారణ జరపడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారికి పక్కన జనావాసాల మధ్య బార్ అండ్ రెస్టారెంటు నిర్వహిస్తున్నారని దీని మూలంగా మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దాన్ని తొలగించాలని స్థానికులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు పలుమార్లు పిర్యాదు చేసిన ఫలితంగా ఆదివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జగదీశ్వర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పట్టణంలోని సెబ్ కార్యాలయానికి వచ్చిన ఆయన బార్ అండ్ రెస్టారెంటుపై పిర్యాదు చేసిన బ్యాళ్ల ప్రసాద్, ఎరికల శేఖర్‌లను అక్కడికి రప్పించుకొని వారి స్టేట్‌మెంట్ నమోదుకు ప్రయత్నించారు. క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను కలిసి అక్కడ బార్ అండ్ రెస్టారెంటు ఉండాలో వద్దో అభిప్రాయం సేకరించకుండా ఎక్కడో కూర్చొని స్టేట్‌మెంటు తీసుకుంటామంటే తాము ఒప్పుకోమని సీఐకు వారు తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయికి వెళితే బార్ అండ్ రెస్టారెంటుకు చుట్టుప్రక్కల, సమీపంలో ఆసుపత్రులు, గుడులు, పాఠశాలలు, బ్యాంకు ఇతరత్రాలు ఉన్నాయో లేదో తెలుస్తుందన్నారు. దీంతో స్పందించిన సీఐ తమపని తాముచేసి కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని విచారణ ఎలా చేయాలో మాకు తెలుసని చెప్పారు. కలెక్టర్ చెప్పినా మీరు విచారణ సరిగ్గా చేయడంలేదని సోమవారం తిరిగి కలెక్టరేట్‌కువచ్చి విచారణ గూర్చి కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని న్యాయం జరుగని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని వారు సీఐకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బ్యాళ్ల ప్రసాద్, ఎరికల శేఖర్ మాట్లాడుతూ శనివారం ఈఎస్ కూడా ఉరవకొండకు వచ్చి బార్‌లో గంటసేపు కూర్చొని వెళ్లారుగాని చుట్టుప్రక్కల నివశిస్తున్న వారి నుండి అభిప్రాయం సేకరించలేదని ఇప్పుడు సీఐ కూడా సెబ్ కార్యాలయంలో కూర్చొని విచారణ నివేదిక తయారు చేసుకొంటున్నారుగాని క్షేత్రస్థాయికి వెళ్లడంలేదన్నారు. మాకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతూనే ఉంటామన్నారు.

## వైద్య ఖర్చులకు గోనుగుంట్ల సాయం రూ.15వేలు



ఆర్థిక సాయం చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్; ఆగస్టు 20 ప్రభాతవార్త

గుండె ఆపరేషన్ చేయించుకున్న నేలకోట తండాకు చెందిన భానుతేజ నాయక్‌కు మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.15వేలు ఆర్థిక సాయం చేశారు. ఆదివారం ధర్మవరంలోని తన కార్యాలయంలో తనను కలసిన బాదితున్ని పరామర్శించి నగదు అందజేశారు. తగిన వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. వైద్య ఖర్చులకు ఇబ్బందిపడుతున్న సమయంలో ఆర్థిక సాయం చేసి ఆదుకున్న గోనుగుంట్లకు బాదితుడు ధన్యవాదాలు తెలిపారు.

## రాకెట్లలో ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

-వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి చికిత్స, మందుల పంపిణీ



ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. గ్రామ సర్పంచ్ శివమ్మ ఆధ్వర్యంలో అనంతపురానికి చెందిన చంద్ర సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌చే జరిగిన వైద్య శిబిరంలో దగ్గు, ఆయాస ం, చెవి, ముక్కు సమస్యలతోపాటు గుండె సంబంధ సమస్యలు, హర్నియా తదితర రోగాలతో బాధపడుతున్న వారికి వైద్య బృందం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలువురికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించి వారికి అనంతపురం రావాలని అక్కడ వైద్యం చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు పెద్ద కౌకుంట్ల-2 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం

-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీలోని సచివాయలం-2 పరిధిలో ఈనెల 21, 22 తేదీల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతందని ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ తెలిపారు. ఆదివారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, సిబ్బంది హాజరు కావాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించని పక్షంలో 25 నుంచి సమ్మె

-నిరసన కార్యక్రమంలో శ్రీ సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికులు



శ్రీ సత్యసాయి మంచినీటి సరఫరా పంప్‌హౌస్‌వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

తమ సమస్యలను ఈనెల 24వ తేదీలోగా పరిష్కరించని పక్షంలో 25 నుంచి సమ్మెలోకి వెళతామని శ్రీ సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికులు స్పష్టం చేశారు. కలెక్టరేట్‌వద్ద ఈనెల 1వ తేదీ నుండి చేపట్టిన రిలే దీక్షలు విరమణ అనంతరం 20వ తేదీ నుండి 24 వరకు పంప్‌హౌస్‌లవద్ద నిరసన తెలియజేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని శ్రీ తస్యసాయి మంచినీటి సరఫరా పంప్‌హౌస్‌వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, బోనస్, గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, సమాన పనికి సమాన వేతనం, బిల్లులను త్వరితగతిన ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. సమ్మె అనివార్యమయ్యే పరిస్థితులు తీసుకురాకుండా జిల్లా ఇంచార్జ్ మంత్రి, కలెక్టర్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణ, శీనప్ప పాల్గొనగా గ్రామస్థులు ఎల్లప్ప, రవి తదితరులు మద్దతు పలికారు.

## సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసిన ఎంపిపి



కుర్చీలను ఏర్పాటు చేసిన దృశ్యం

అగళి, ఆగస్టు 20 ప్రభాతవార్త

అగళి మండల ఎంపిపి రేణుకా కామరాజు శంకరేశ్వరస్వామి వద్ద ఆంజినేయస్వామి గుడితోపాటు బస్టాండ్ ప్రాంతం సచివాలయం , తహశీల్దారు, ఎంపడిఓ కార్యాలయం వద్ద సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు. మొత్తం 17 కురీ ్చలను ఆదివారం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేద తీరడానికి, గుడికి వెళ్లిన భక్తులు అక్కడ కూర్చోడానికి వివిధ పనుల నిమిత ్తం కార్యాలయాల వద్దకు వెళ్లే ప్రజలు కుర్చీల్లో కూర్చుని విశ్రాంతి తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు. వివిధ పార్టీలకుచెందిన ఎంపిపిలు గతంలో ఉన్నారు కానీ ఇలాంటి నిర్ణయం ఎవరూ తీసుకోలేదని ప్రజలు అంటున్నారు. ఇది మంచి మంచి నిర్ణయం అని కొనియాడుతున్నారు.

## హనుమాన్ దర్శన్ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

-ఆర్టీసీ ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీదయాల్

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

హనుమాన్ దర్శన్ కోసం ఉరవకొండ డిపో నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతోందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీ దయాల్ కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ శ్రావణ మాసం కావడంతో హనుమాన్ దర్శన్ పేరుతో ప్రత్యేక బస్సు నడుపుతున్నామని ఒకేరోజు కసాపురం, మురడి, నేమకల్లులోని ఆంజినేయస్వామి దర్శించుకోవడా నికిగాను ప్రతిమంగళ, శనివారాల్లో డిపో నుండి బస్సు సర్వీసు నడుస్తుందన్నారు. ఇందులో పెద్దలకు 440 రూపాయలు, పిల్లలకు 220 రూపాయలుగా టికెట్టు ధర నిర్ణయించడం జరిగిందని డీయం వివరించారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరైన తేదేపా మడకశిర ఇన్‌చార్జ్ గుండుమల



నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి కిష్టప్ప, మాజీ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రంగప్ప నూతన గృహప్రవేశానికి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించిన కిష్టప్ప, మాజీ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రంగప్పకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మంజునాథ్, వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, లాయర్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, నజీర్, రాజేంద్ర వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్‌భీమరాజు, డాక్టర్‌లోకేష్, ఏడిసిసిబ్యాంక్‌సీఈఓరాజన్న, సన్నమారప్ప, మాస్ తదితర తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల ఉత్సవ విగ్రహం ఊరేగింపు



శ్రీకృష్ణదేవరాయల ఉత్సవ విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు



రామగిరి, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండలంలోని కుంటిమద్ది గ్రామంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవ విగ్రహాన్ని ఆదివారం ఊరేగించారు. గ్రామంలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహ ఏర్పాటుకు సిద్ధం చేశారు. అయితే ఏర్పాటు చేయబో యే విగ్రహాన్ని గ్రామంలో ని పుర వీధుల గుండా పూలు చల్లుతూ ఊరేగిం చారు. గ్రామంలోని బలిజ సోదరులు కలిసి విగ్రహాలు ఎప్పుడూ ఏర్పాటు చేసేది త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ ఊరేగింపులో గ్రామంలోని బలిజసోదరులు, మహిళలు పాల్గొన్నారు.

## యూరియా కొరత వల్ల అల్లాడుతున్న రైతన్నలు

బొమ్మనహాళ్, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిధిలోగల కోఆపరేటివ్ సొసైటీలో ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని రైతులు తెలిపారు. అనంతరం రైతులు విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి నాట్లు వేసే సమయంలో యూరియా లేక పోవడం వల్ల కష్టాలకు గురవుతున్నామని ఇలాగే కొనసాగితే రైతులకు పంటలు చేతికి అందదం కష్టంగాఉంటుందని వారు తెలిపారు. సమీప కర్ణాటక బళ్లారిలో 50 కెజిల బస్తా 300 రూపాయలు చెల్లించి తెచ్చుకోవాల్సిన దుస్థితి వచ్చిందని, ప్రభుత్వం యూరియా అందించడంలో ఆలస్యమైనందున రైతులు తీవ్రంగా నష్టపోతామని, సచివాలయాల ఆర్‌బికెలలో యూరియా కోసం దరఖాస్తు చేసుకుని వారమైనా నేటికీ స్టాక్ రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని వెంటనే మండలానికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పూనాదులకే పరిమితమైన సచివాలయ భవనం

- సెల్ఫీ ఛాలెంజి చేసిన నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

అమరాపురం ఆగస్టు 20 ప్రభాతవార్త



పూనాదులకే పరితమైన సచివాలయ భవణం

మండలంలోని మడశిక ఎమ్మెల్యే డాక్టర్ తిపే ్పస్వామి స్వగ్రామైన ఉదుగూరు గ్రామం నందు సచివాలయ భవణ ం ఆర్‌బీకే సెంటర్ పూనాదులకే పరితమైనట్లు మడకశిర నియోజవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్ జయకుమార్ సెల్ఫీ ఛాలెంజి చేసినట్లు ఈయన పేర్కొన్నారు, ఉదుగూరు గ్రామంలో సచివాలయ నిర్మాణంనకు నాలుగు సంవత్సరాల క్రితం పూనాదులు వేసినట్లు అయితే ఇప్పటికి పూనాదులకే పరితమైనట్లు దీనికి ప్రభుత్వం దాదాపు 40 లక్షలకు పైగా నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామంలోనే పూనాదులకే పరితమైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు నియోజకవ్గ వ్యాప్తంగా కూడా ఇలగే దర్శనమిస్తున్నట్లు ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి అనేది శూన్యం, దోచుకోవడం, దాచుకోవడమే జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిర్మాణాలు జరగపోవడానికి కారణం నిధులు విడుదల చేయకపోవడమా లేదా ఇతర కారణాల దీనిలో అత్యర్యం ఏమిటో ప్రజలకు అర్థకావడం లేదని ఆయన తెలిపారు. స్థానిక శాసన సభ్యుడు ఇప్పటికైనా స్పందిచి సచివాలయ భవణం వెంటనే నిర్మించాలని లేక పోతే టీడీపీ ఆధ్వర్యంలో ఉధ్యమాలు తప్పవని పేర్కొన్నారు.

## విద్యార్థి చదువులకు బహుజన చైతన్య వేదిక ఆర్థిక సహాయం

పెనుకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మెడిసిన్‌లో సీటు సాధించిన పేద విద్యార్థికి బహుజన చైతన్య వేదిక నాయకులు ఆర్థిక సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విద్యార్థి డేనియల్‌నాయక్‌కు హై కోర్టు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్‌అండ్‌బి శాఖలో పని చేస్తున్న చిరుద్యోగి రామాంజినేయులు తన వంతుగా రూ.2వేల అందించారు. ఈ కార్యక్రమంలో రవూఫ్, వెంకటేషులు, రవి, రామాంజినేయులు, నరసింహ, సూరి తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## “యుగావతారి భగవద్ దర్శనం ’

- బాలవికాస్ విద్యార్థుల నృత్యనాటిక రూపకం



శ్రీకాకుళం భక్తులు సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యాలు

పుట్టపర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త

“కలియుగవతారి భగవద్ దర్శనం” నృత్యనాటక రూపంను బాలవికాస్ విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీకాకుళం జిల్లాకు చెంది 2 వేల మంది సాయిభక్తులు పర్తియాత్ర రెండవ రోజు ముగింపు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ద్వాపర యుగం, త్రేతాయుగం, కలియుగం మూడు యుగాల అవతార పురుషులు ముల్లోకాల్లో ఏలిన ఇతివృత్తాంతంతో కూడిన ప్రదర్శనలు భక్తుల్ని విశేషంగా అలరించాయి. భూలోకానికి, సాయి రామున్ని వెతుక్కుంటూ వచ్చిన హనుమంతునికి కలిగిన దివ్యదర్శన భాగ్యం అనుభూతిని కల్పించే ప్రదర్శన ఆహుతులను అలరించింది. యుగాలు మారినా, తరాలు మారినా లోకకల్యాణం కోసమేనని ఇతివృత్తాంతంతో కూడిన కథాంశాలను నృత్యనాటిక రూపంలో కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాలవికాస్ విద్యార్థులు, కళాకారులు, భక్తులు బాబా మహాసమాధి వద్ద ప్రార్థించి ఫోటోలు దిగారు. వారికి శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ దంపతులు, ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి బాబా చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు.

## కేశ ఖండన కార్యక్రమానికి హాజరైన కొత్తకోట సోమశేఖర్ రెడ్డి



కేశ ఖండన కార్యక్రమంలో పాల్గొన్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

కొత్తచెరువు, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని కేశాపురం గ్రామ వాస్తవ్యుడు, పుట్టపర్తిలో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రమణ మనవడి కేశ ఖండ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఎఎస్ఐ రమణ మనవడిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో మెరిసిన గిరిజన బిడ్డ

- అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా దుంగావత్ శివకుమార్ నాయక్



ఎటివోగా ఉద్యోగం సాధించిన శివకుమార్ నాయక్

బుక్కపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన గ్రూప్-1 నియామకాల్లో గిరిజన బిడ్డ దుంగావత్ శివకుమార్ నాయక్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్(ఎటిఓ)గా ఎన్నికై సత్తా చాటారు. బుక్కపట్నం మండలం అడవి నారసింపల్లి తాండాకు చెందిన కీ॥శే॥ చెన్నేనాయక్, నారాయణమ్మ బాయిల మూడవ సంతానం అయిన శివకుమార్ నాయక్ గ్రూప్-1 అధికారిగా సత్తాచాటడం పట్ల ఆ తాండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతని సోదరికి వివాహం కాగా, అన్న బాలాజీ నాయక్ ఆటో నడుపుకుంటూ కుటుంబ పోషణ గావిస్తున్నాడు. నారసింపల్లి తాండాలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన ఈయన 10వ తరగతి పెనుకొండలో, డి ఫార్మసి, ఎం ఫార్మసి, పూర్తీ చేసుకొని రైల్వేలో ఉద్యోగంలో కొనసాగుతూనే ఎలాంటి నైపుణ్య శిక్షణ తీసుకోకుండా గ్రూప్-1 ఉద్యోగం సాధించడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చుతున్నారు. కాగా, ఈ తాండా నుండి ఎంతో మంది ఐపిఎస్, డాక్టర్లు,గా, ఎంఇఓలుగా, ప్రధానోపాధ్యాయులుగా, రైల్వే, పోలీస్ శాఖ, పోస్టల్, సచివాలయాలు, ఇతర ప్రైవేటు రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శ ప్రాయులుగా నిలుస్తున్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎంఇఓ గోపాల్‌నాయక్‌తో పాటు, తాండా వాసులు ఉన్నారు.

## కార్మికులకు జీతాలు చెల్లించండి



జీతాలు చెల్లించాలని నిరసన తెలుపుతున్న దృశ్యం

ధర్మవరం రూరల్,ఆగస్టు 20,ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి నీటి పథకమును నిర్వీర్యం చేయకుండా ఈ పథకాన్ని నమ్ముకుని 600 మంది కార్మికులు వారి కుటుంబాలు శ్రీ సత్యసాయి నీటిని నమ్ముకోవడం జరిగిందని, పది నియోజకవర్గాల ప్రజలు తీనిపై అధారపడి ఉన్నారని, నిధులు వెంటనే విడుదల చేసి మా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి వాటర్ వర్క్స్ కార్మికులు తెలియజేశారు. కార్మికులు మాట్లాడుతూ వర్షాలు తగ్గు ముఖం పట్టాయని నీటి ఎద్దడి ఏర్పడి అనావృష్టి ఏర్పడే ప్రమాదం పొంచి ఉందనీ వారు తెలిపారు. ప్రాజెక్ట్ నిర్వీరం అయిన తర్వాత ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మించడం ప్రభుత్వానికి పెద్ద సవాల్ అవుతుందని తెలిపారు. కావున సత్య సాయి ప్రాజెక్టుకు సరిపడా నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి కార్మికులుగా మాజీతాలు అందించేలా చర్యలు చేపట్టి, ప్రజలకు నీరును వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం స్పందించి, న్యాయం చేయాలని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతి నిదులు మంత్రులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధను కనపరిచి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగ నాగుల చవితి వేడుకలు

అమకాపురం,ఆగస్టు 20,ప్రభాతవార్త:



విశేష పూజల దృశ్యం

మండలంలో అమరాపురం, హాలుకూరు, శివరం, హేమావతి తదితర గ్రామాల్లో శ్రావనమాసం సందర్బంగా ఆదివారం నాగుల చవితి వేడుకలను భక్తి శ్రద్దలతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా హటుకూరు గ్రామం నందు నాగుల ప్రతిమకు పూలతో ఆలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

04ATP20_04ATP20.qxd 20-08-2023 PM 10:17 Page 1



# వైసిపి వ్యతిరేక ఓట్ల తొలగింపే కేతిరెడ్డి లక్ష్యం !!!

**- ఎంఎల్ఏ కేతిరెడ్డి కుట్రపై కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు - నిజమైన ఓట్లను తొలగిస్తే క్రిమినల్ కేసులు**



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వైసిపి వ్యతిరేక ఓట్లను తొలగించాలన్న దురుద్దేశంతోనే ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఉందని మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. నియోజకవర్గంలో 17,110 ఓట్లు బోగస్ ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఎంఎల్ఏ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ కేతిరెడ్డి కుతంత్రాన్ని బయటపెట్టారు. కేతిరెడ్డి కుయుక్తులపై తాను కేంద్ర ఎన్నికల సంఘానికి అన్ని వివరాలతో ఫాక్స్ ద్వారా పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎంఎల్ఏ మాటలు విని నిజమైన ఓట్లను తొలగిస్తే బిఎల్ఓలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కేంద్ర ఎన్నికల కమీషన్‌కు మరోసారి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఒక అధికార పార్టీ ఎంఎల్ఏ తన నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయనడం సిగ్గుచేటన్నారు. అధికార యంత్రాంగం ఎంఎల్ఏ చెప్పుచేతల్లో ఉన్నప్పుడు దొంగ ఓట్లు ఎలా నమోదు అవుతాయని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ఎంఎల్ఏ ప్రత్యర్థుల ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన వాపోయారు. ఎంఎల్ఏ తీరును చూస్తే దొంగే దొంగదొంగ అని అరచినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రతి పౌరునికీ ఏదో ఒక చోట ఓటు హక్కు ఉండాలని రాజ్యాంగం నిర్దేసించిందని ఆయన తెలిపారు. పౌరుడు దేశంలో ఎక్కడ ఉన్నా ఒకచోట మాత్రమే ఓటు హక్కు ఉండవచ్చన్నారు. తాను వ్యాపారం రిత్యా అనంతపురంలో నివాసం ఉన్నప్పటికీ సొంత నియోజకవర్గమైన ధర్మవరంలోనూ తనకు ఇల్లు ఉందన్నారు. కాగా తనకు ధర్మవరంలో మాత్రమే ఓటు హక్కు ఉందని ఎంఎల్ఏ కుట్ర ప్రకారం నాఓటు దొంగ ఓటు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఎంఎల్ఏ కేతిరెడ్డి కూడా ఇతర ప్రాంతంనుండి ఇక్కడకు వచ్చిన వలస పక్షేనన్న విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. ఆయన లెక్క ప్రకారం నాది దొంగ ఓటు అయితే ఎంఎల్ఏది కూడా దొంగ ఓటు కిందకేవస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎంఎల్ఏ తప్పుడు పనులు చేసి ప్రతిపక్షాలపై రుద్దడం సబబుకాదని ఆయన సూచించారు. సరైన కారణం లేకుండా దేశంలో ఎవరి ఓటును కూడా తొలగించే అవకాశంలేదని ఆయన తెలిపారు. తాము కూడా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓటర్లజాబితాను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తాను దొంగ ఓట్లకు వ్యతిరేకమని, నిజాయతీ, నిష్పక్షపాతంగా జరగాలన్నదే తమ అభిమతమన్నారు. ప్రజలకు సేవ చేస్తే వారు గుర్తుంచుకుని ఓట్లు వేస్తారని, ఇలాంటి చౌకబారు కుట్రలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

**ఇంటిపట్టాల బాగోతంపై విచారణ జరిపిస్తాం:**

వచ్చే ఎన్నికల్లో తమదే అధికారమని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇంటిపట్టాల పంపిణీలో చోటుచేసుకుంటున్న అక్రమాలపై సిట్ ద్వారా విచారణ జరిపిస్తామని గోనుగుంట్ల సూర్యనారాయణ హెచ్చరించారు. తమ పాలనలో పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకు భూములు ఇచ్చిన రైతులకోసం ప్రధాన రోడ్డుకు ఇరువైపులా 18 ఎకరాలను రిజర్వు చేసామని అయితే ఇప్పుడు ఆ రైతుల పేరుతో అధికార పార్టీ వారికి కట్టబెట్టే కుట్ర కొనసాగుతోందని ఆయన వాపోయారు. ప్రతిపక్ష నాయకులపై దాడిచేసిన వారికి కూడా ఇంటిపట్టాలు మంజూరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఇంటి ప్లాట్లను పొందిన వారు సెంటు స్థలం రూ.4వేలకు అప్పనంగా అమ్ముకుంటున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో చాలా అక్రమాలు జరిగాయని వాటిపై ఇప్పటికే నాలుగు ఎపిసోడ్లను ఇచ్చామని త్వరలో ఐదవ ఎపిసోడ్‌ను జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఇందుకు బాధ్యులై అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఒక విశ్రాంత జడ్జి, డిఎస్పి స్థాయి అధికారులతో సిట్ వేసి విచారణ జరిపిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అరవిందరెడ్డి, డిష్ రాజు, సుదర్శనరెడ్డి, దేవేంద్రరెడ్డి, తుంపర్తి పరమేష్, శ్రీనివాసులు, గిరిధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అక్కడ ఆత్మాభిమానం గెలిచింది..ఇక్కడ అనైక్యత ఓడింది..!

**తాడిపత్రి,ఆగస్టు 20, ప్రభాతవార్త:**

యాడికి మండలంలో శనివారం ప్రతిష్టాత్మకంగా జరిగిన పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికలు మండల వ్యాప్తంగా ఉత్కంఠతను రేకెత్తించాయి. యాడికి వార్డు సభ్యుని ఎన్నిక విషయంలో అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మండల నాయకులు డబ్బు పంపిణీతో పాటు ఓటరు దయ కోసం చాలా వ్యయ ప్రయాసలకు ఓర్చారు.ఇక్కడ తెదేపా తరపున బాధ్యతలు తీసుకున్న ఓ గుత్తేదారు తమ మద్ద తుదారున్ని గెలిపించుకోవడానికి తెర వెనుక, తెర ముందు చేసిన విశ్వప్రయత్నాలను చూసి గెలుపు సులభమేనని అందరూ భావించారు. అయితే వైకాపా తరపున బాధ్యత వహించిన ఆ పార్టీ నాయకుని ముందు అవి పటాపంచలయ్యాయి. ఇక్కడ కుక్కరులో వేసిన పరిణామాలనే పప్పులు ఉడకలేదని, తనను తానే నమ్ముకొని ముందుకు సాగిన వైకాపా నాయకుని ఆత్మాభిమానమే గెలిచిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. యాడికిలో తెదేపాలో కొరవడిన నాయ కత్వం, ఇప్పుడిప్పుడు నాయకత్వ బాధ్యతలు తీసుకున్న వ్యక్తిని ఇంకా జనం ఆదరించకపోవడం, ప్రత్యర్థి పార్టీ నాయకుని ఛరిష్మా వంటి అంశాలు తెదేపా మద్దతుదారు ఓటమికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో ఇదే వార్డులో వైకాపా మద్దతుదారునికి 15 ఓట్ల ఆధిక్యత వస్తే ప్రస్తుత మద్దతు దారునికి 73 ఓట్ల మెజారిటీ రావడం ప్రభుత్వ పథకాలతో పాటు స్థానిక నాయకత్వం మీద ఉన్న నమ్మకం కూడా కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక రాయలచెరువులో వైకాపా మద్దతుదారు ఓటమికి, తెదేపా మద్దతుదారు గెలుపుకు ప్రధాన కారణం కొందరు అధికార పార్టీ నాయకుల అహంకారంతో కూడిన అతివిశ్వాసమే అనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మీద,నియోజకవర్గ నాయకత్వం మీద పూర్తి నమ్మకం, ఆదరణ ఉన్నప్పటికీ స్థానిక నాయ కత్వం మీద నమ్మకం సడలడమే ఈ అపజయానికి కారణమనే విమర్శలు లేకపోలేదు. పార్టీలోని ఇతర నాయకులను, సీనియర్ కార్యకర్తలను కలుపుకొని పోవడంలోనూ, సమిష్టిగా పనిచేయడంలోనూ వైకాపా స్థానిక నాయకత్వం బోర్లా పడిందని పలువురు పేర్కొంటున్నారు. ఇక్కడ ఇదే స్థానంలో గతంలో వైకాపా మద్దతు దారురాలికి 76 ఓట్లు ఆధిక్యత రాగా ఈ సారి తెదేపా మద్దతుదారురాలికి 28 ఓట్ల మెజారిటీ వచ్చిందంటే వైకాపా స్థానిక నాయకత్వం మీద ఈ వార్డులో 104 మంది వ్యతిరేకతతో ఉన్నట్లు తేటతెల్లమైందని చర్చ సాగుతోంది. అంతేగాక పోలింగ్ కేంద్రం వద్దకు రావడానికి ఆసక్తి చూపని ఓటర్లను గుర్తించి ఓటింగ్‌కు తీసుకురావడంలో తెదేపా నాయకులు చూపిన శ్రద్ధ వైకాపా నాయకుల్లో కనిపించలేదనే చర్చ నడుస్తోంది.

# అభివృద్ధి పథంలో పల్లెలు...ఎమ్మెల్యే కాపు





సి.సి రోడ్ల నిర్మాణంకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాపు , వైసీపీ నాయకులతో కలసి జగన న్న కాలనీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



కెజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాపు

**డి.హీరేహాళ్, ఆగష్టు 20 ప్రభాతవార్త**

వైకాపాఅధినేత, మనరాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పాలనలో అటు పల్లెల్లు, ఇటు పట్టణాలు సర్వ తో ముఖాభివృద్ధి చెందుతున్నా యని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఆది వారం ఆయన డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కొత్తకురబకాలని, రాజీవ్ గాంధీకాలనీ, జాతీయప్రధాన రహదా రి నుండి ఎస్సీకాలని ప్రధాన రహదా రికి రూ. 1.26 కోట్లతో సి.సి. రోడ్ల నిర్మాణంకు భూమిపూజ చేశారు. ఆయన సర్పంచి లక్ష్మి ఆధ్వర్యంలో, మండల ఉపాధ్యక్షుడు లింగయ్య, జెడ్పీటీసీ హసీనాబాను, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరిజు నాయక్, మండల సచివాలయా కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలతో కలసి సి.సి. రోడ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మండల కేంద్రంలోని ఆయా కాలనీల్లో సి.సిరోడ్లు నిర్మించడం జరుగు తోందని పనులు సకాలంలో పూర్తి చేయాలని పి.ఆర్. డిఈ రాంమోహన్‌రెడ్డికి సూచించారు. జగనన్న వివిధ పథకాలు ప్రవేశపెట్టి ఏకకాలంలో వ్యక్తిగత, సామాజిక, గ్రామాలు, పట్టణాల అభి వృద్ధికి చేయూ తనిస్తూ పాలనను కొత్త పుంతలు తొక్కిస్తున్నారని ఆయన ఈ సంద ర్భంగా కొనియాడారు. భూమి పూజ అనంతరం కెజీబీవీ పాఠశలను తనిఖీచేసి విద్యార్థినిలకు రుచికరమైన భోజనం సౌకర్యం కల్పిస్తున్నారా, విద్యాబోధన, గదుల వసతి లాంటి విషయాల ను విద్యార్థినిలను విచారిం చారు. అనం తరం గదులను పరిశీలించి మరమ్మ తులు అవసరమైన గదులకు వెంటనే మరమ్మతులు చేయించాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని డిఈ కి చెప్పారు. విద్యార్థి నిలకు నాణ్యమైన విద్యా బోధన, భోజన సౌకర్యం, ఆరోగ్యం లాంటి వాటి లో మెరుగైన సౌకర్యాలను కల్పించి ఎస్.ఓ. సిల్ప ను ఆయన ఆదేశిం చారు. అనంతరం నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనిలోని పక్కా ఇళ్ళను పరి శీలించి లబ్దిదారులకు అందుబాటులో ఉంటూ త్వరిత గతిన పక్కాళ్ళ నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని గృహనిర్మాణ శాఖాధికారులకు ఆయన ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్ర మంలో ఆయన వెంట సచివాలయ ఎస్.ఐ. యల్లారాం మోహన్, సిబ్బంది మోహన్, సచివాలయ సిబ్బంది శ్వేత, చంద్ర, సర్పంచిలు శ్రీనివా సులురెడ్డి, మల్లికార్జున, వైస్ సర్పంచి కరిడి మల్లికార్జున, ఎంపిటీసి సుజి మహేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీం ద్రనాథ్‌రెడ్డి, మైనార్టీ నాయ కుడు రహంతుల్లా, యాదవ సంఘం అధ్య క్ష లు సురేష్‌యాదవ్, సీనియర్ నాయకుడు సింగాడి జగదీష్, పులకుర్తి చంద్ర, సింగాడి మంజునాథ్, సర్మా స్వలి, నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య, హను మంతరెడ్డి, గన్నిగౌడు, తిమ్మ నగౌడు, శివారెడ్డి, బుగుడే రామకృష్ణ, ప్రహ ల్లాద, ఎరిస్వామి, గవిసిద్ద, ఖాశీంపీర, వీరశేఖర్, శంకరయ్య, తిప్పేస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

# కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

**- గెలుపోటములను శాసించే స్థాయిలో కురుబలు - శ్రీభక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నేతలు**





కురువ సంఘం నాయకులను సన్మానిస్తున్న దృశ్యం , మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**పెనుకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త**

కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు కురుబ సా మాజిక వర్గ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దుద్దేబండ పంచాయితీ చంద్రగిరిలో శ్రీ కనకదాసు విగ్రహ ప్రతిష్ట మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి మా ట్లాడుతూ.. తత్వజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా సంగీ త, సాహిత్యాలను అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప భక్తుడు కనకదాసు అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో కనకదాసును దేవునిగా ఆరాది స్తున్నారని ఇప్పుడి ప్పుడే తెలుగు రాష్ట్రాల్లో కనకదాసులు పూజించడం మొదలు పెట్టారన్నారు. రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో గెలుపోటముల ను శాసించే స్థాయిలో కురుబలు ఉన్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కురుబలకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మారు మూల ప్రాంతంలో ఐక్యమత్యంతో ఇలా ంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు ము త్యాలు, చంద్రశేఖర్, నాగరాజు, శ్రీను, కప్పల నారాయణ, వెంకట్రాముడు, పెద్దన్న, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# కలగళ్ల 9వ వార్డులో టీడీపీ అభ్యర్థికి గట్టి పోటి ఇచ్చిన గౌను గుర్తు లక్ష్మిదేవి

**- కుక్కర్ పంపిణీతో ప్రెస్టేజ్‌గా స్వల్ప మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపు- ఎన్నికల్లో గెలుపు ఓటమి సర్వ సాధారణం - వైసీపీ అభ్యర్థి లక్ష్మిదేవి**



గెలచిన ప్రెజర్ కుక్కర్

**కూడేరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:**

స్థానిక మండల పరిధిలోని కలగళ్ళ గ్రామంలో శనివారం జరిగిన 9వ వార్డు ఉప ఎన్నికల్లో గెలుపు ఓటమి అనేది సర్వసాధారణమని వైసీపీ అభ్యర్థి లక్ష్మిదేవి,వైసీపీ నాయకులు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికార ప్రతిపక్ష నాయకులు సామాన్య ప్రజలు సమన్యాయం చేయగల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ప్రజల సంక్షేమమే పరమావధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మండల అభివృద్ధి ప్రజల సంక్షేమమే వారు వీరు అను తేడా లేకుండా అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని,కానీ ఈ ఉప ఎన్నికల్లో మాత్రం టీడీపీ అభ్యర్థి స్వల్ప మెజారిటీతో గెలుపోందారని,ఈ విజయాన్ని పెద్దగ అనుకోలేదని,ఈ ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు గట్టిగా పోటి ఇవ్వడంతో దిక్కుతోచని స్థితిలో టీడీపీ అభ్య ర్థులు రాత్రికి రాత్రే ప్రెజర్ కుక్కర్లను పంపిణీ చేయడంతో స్వల్ప మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపోందారని ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సంక్షేమ పథకాల ముందు చిన్న బోయిందని రాత్రికి రాత్రే ప్రెజ ర్‌గా ప్రెజర్ కుక్కర్లు పంపిణీ చేసి గెలు పోందారని ఈ విజయాన్ని పెద్దగా పట్టిం చుకోనవసరం లేదని బయట ప్రజలు ఒకరికి ఒకరు చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకుందాం

**ప్రభుత్వ విద్యాసంస్థల సలహాదారు ఆలూరి సాంబ శివారెడ్డి**





మాట్లాడుతున్న ఆలూరి సాంబశివారెడ్డి, హాజరైయిన జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు,

**బుక్కరాయసముద్రం ఆగష్టు 20 ప్రబాతవార్త**

పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడానికి 2024లో మళ్ళీ జగన న్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రభుత్వ విద్యసల హాదారులు ఆలూరి సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బుక్కరాయసముద్రదం మండల పరిదిలోని ఎస్.ఆర్.ఐటి కళాశాల లో శింగనమల నియోజకవర్గంలోని జెసిఎస్ మండల కన్వీనర్ల, సచివాలయం కన్వీనర్లుకు సమావేశం నిర్వహించా రు.ఈ కార్యక్ర మానికి ఆలూరి సాంబశివారెడ్డి తోపాటు వైసిపి జిల్లాఅధ్యక్షులుపైలా నరసింహ య్య పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్ల డుతు గతంలో చెప్పిన విధంగ సచివాలయం కన్వీకర్లు,గృహసారథులకు నియోజ కవర్గంలోని దాదాపు 4800 మంది కి భీమా సౌఖ్యర్యాన్ని పార్టీ కల్పిస్తోందని తెలిపారు.జేసిఎస్ మండల కన్వీనర్లు కలసి సచివాలయంలో ఉన్న గృహ సారథులతో సమావేశం నిర్వహించి ఉచిత వ్యక్తిగత ప్రమాద భీమా పాలసిపై అవగాహన కల్పించారు.దేశంలో ఎక్కడా లేనిరీతిలో విద్య, వైద్యం,వ్యవసాయరంగాల్లో సిఎం జగన్‌మోహ న్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. అభివృద్ధి అంటే బిల్డింగ్‌లు కట్టడం కాదని పేదవాడి బ్రతుకులు మార్చితేనే అది నిజమైన అభివృద్ధి, పేదవాడు పేదరికం నుండి ఎపుడైతే బయట పడుతాడో అపుడే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి జగన్ మ్మోహన్‌రెడ్డి గుర్తించి అన్ని వర్గాల ప్రజలకు కుల,మత, పార్టీలకు అతీతంగాసంక్షేమ పథకాల ను అందిస్తున్నారు. 2014లో చంద్ర బాబునా యుడు ఇచ్చిన 600 హామీలని నెరవే ర్చకుండా ప్రజలను మోసం చేసాడన్నారు.2019లో ఇచ్చిన మేని ఫెస్టోలోని ప్రతి హామీని వైఎస్ జగన్మో హన్‌రెడ్డి నెరవేర్చడంతో ధైర్య ంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా రూ,2.5 కోట్ల మంది లబ్దిదారులకు రూ,4,1 లక్షల కోట్లు ప్రజలకు అందించారని తెలిపారు. నాలుగు సంవత్స రాల్లో శింగనమల నియోజకవర్గంలో అనేక అభివృద్ది పను లు చేశామన్నారు. గడప గడపరు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఇంటింటికి తిరిగి జగన్న అందించే సంక్షేమ పథకాల ద్వారా అందరూ లబ్ది పొందామని ప్రజలు చెబుతున్నారు.గతంలో ఏ ఎమ్మె ల్యేచేయని విధంగా జొన్నలగడ్డ పద్మావతి అభివృద్దిచేశారన్నారు.

# కోలుకుటున్న డీఈఓ సాయిరామ్

**- బెంగుళూరులోని ఎస్తేర్ ఆసుపత్రిలో చికిత్స - ఎంఆర్ఐ స్కానింగ్ చేసి బ్రెయిన్ స్ట్రోక్ అని నిర్ధారణ చేసిన వైద్యులు - ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యుల ప్రకటన**



చికిత్స పొందుతున్న డీఈఓ సాయిరామ్

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త**

బెంగుళూరులోని ఎస్టేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనంతపురం డీఈఓ ఎం.సాయిరామ్ కోలుకుంటున్నారు. ఆయన శనివారం సాయంత్రం దాదాపు 6 గంటలకు అనంతపురంలోని తన నివాసంలో అస్వస్థతకు గురై కింద పడిపోయాడు. వెంటనే ఏపిఓ నారాయణస్వామి, సిసి హరి, అటెండర్ ఆందోని కలిసి బస్టాండ్ దగ్గర ఉన్న కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వివిధ పరీక్షలు చేసి మొదట హార్ట్ ఎటాక్ అని చెప్పడం జరిగింది. ఆ తర్వాత మరో టెస్ట్ చేయగా బ్రెయిన్ స్ట్రోక్ అని చెప్పడం జరిగింది. దీతో అదే రోజు అర్థరాత్రి దాదాపు 12 గంటల సమయంలో అంబులెన్స్‌లో బెంగుళూరులో ఎస్తేర్ఆసుపత్రికి తరలించడం జరిగింది. అక్కడికి తెల్లవారు జామున మూడు గంటలకు చేరుకోగా అప్పుడు ఏంఆర్ఐ స్కానింగ్ చేయగా బ్రెయిన్‌లో మెయిన్ వాల్ బ్లాక్ అయిందని డాక్టర్లు నిర్ధారించారు. 72 గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉండాలని, తర్వాత ఏది ఏమి అన్నది చెబుతామని డాక్టర్లుచెప్పడం జరిగంది. డీఈఓ కళ్లు తెఇరిచి చూస్తున్నారని, అయితే ఎవరిని గుర్తుపట్టడం లేదని, మాట్లాడటం లేదని తెలిసింది. డాక్టర్లు కూడా ఎలాంటి ప్రాణాపాయం లేదని చెప్పడం జరిగింది. డీఈఓ త్వరగా కోలుకోవాలని పలు శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, ఉద్యోగులు, ఎంఈఓలు, హెచ్ఎంలు, టీచర్లు,ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, పాత్రికేయులు ఆకాంక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కూడా డీఈఓ ఆరోగ్యంపైన డిఎంఅండ్‌హెచ్ఓ ద్వారా ఆరా తీస్తున్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షలోని పలువురు ఉద్యోగులు ఆదివారం బెంగుళూరుకు వెళ్లి డీఈఓను పరామర్శించడం జరిగింది.

# వాల్మీకి మహర్షి అందరివాడు

**- రాప్తాడు మండల కేంద్రంలో వాల్మీకి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి**





వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే ,మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, ఆగస్టు 20 ప్రభాతవార్త**

విశ్వమంతా ప్రభావితం చేయగలిగే వాల్మీకి మహర్షి అందరి వాడు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం రాప్తాడులో వాల్మీకి ఉత్సవ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏసిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచా నికి శ్రీరామ చరిత్ర కనులవిందుగా, వినుల విం దుగా అందేసిన గొప్ప రామభక్తుడు వాల్మీకి మహర్షి. ప్రపంచానికే మార్గద ర్శిగా నిలిచారు. ప్రతి ఒక్కరూ రాముడి విధానంలోకి రావా లని కోరుకున్నారు.ప్రతిఒక్కరూరామరాజ్యంను నడిపిం చాలని, రాముడిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రపంచానికిచూపిన వ్యక్తి వాల్మీకిమహర్షి. ఆయన అందరికీ ఆదర్శం కావాలి. ఆయన విధానాలను ప్రతి ఒక్కరూ అవలంభించి మానవతా మూర్తులు గా, గొప్ప రామ భక్తులుగా ప్రపంచానికి ఆదర్శం కావాలి. వాల్మీకి మహర్షి ఆశీస్సులు రాప్తాడు నియోజ కవర్గంలో ప్రతి ఒక్కరికీ ఉండాలని కోరుకుటున్నాను అని అన్నారు.